క్లుప్తంగా

సర్మాస్ హుసేన్సీ స్వామి దర్గాలో ఫాతెహాలు



ప్రత్యేక అలంకరణలో స్వామి సమాధి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మాస్ హుసేన్సీ స్వామి దర్గాలో భక్తులు దర్గాలో గురువారం ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. స్వామి దర్శనార్థం ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. దర్గా పెద్దలు ఉదయం స్వామి సమాధికి గంధం పూసి నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఫాతెహాలు, ప్రార్థనలు చేశారు.

గర్భకోశ చికిత్సలపై అవగాహన తప్పనిసరి



బేలోడులో ఆవుకు చూలును పరిశీలిస్తున్న జిల్లా గణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పీవీ సుధాకర్

గుమ్మఘట్ట: పశువుల్లో గర్భకోశ చికిత్సలపై ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా అవగాహన కలిగిండాలని జిల్లా గణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పీవీ సుధాకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బేలోడు, రంగచేడులో గర్భకోశ చికిత్సలపై పశువైద్య సహాయకులకు అవగాహన కల్పించారు. 138 పశువులకు పరీక్షలు చేసి, ఇంజెక్షన్లు వేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్‌కుమార్, బెళుగుప్ప పశువైద్యులు రమేష్‌లు నూతనంగా ఎన్నికైన పశువైద్య సహాయలకు అవగాహన కల్పించారు.

పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరండాలో గ్రిల్ ఏర్పాటుకు గ్రీన్‌కో విండ్ పవర్ కంపెనీ తోడ్పాటు సహకారం అందించినట్లు హెచ్‌ఎం వెంకటప్రసాద్, పీడీ రాజశేఖర్ తెలిపారు. గురువారం వరండాలో గ్రిల్ ఏర్పాటుకు అవసరమైన ఇనుప కడ్డీలను సుమారు 3.5 టన్నులు కొనుగోలు చేసి పాఠశాలకు గ్రీన్‌కో కంపెనీ ప్రతినిధులు పంపారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



చిన్నారులను పాఠశాలలో చేర్పిస్తున్న అధికారులు, చిన్నారుల తల్లిదండ్రులు

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసానాయక్, ఎంఈఓ కృష్ణనాయక్, ఐసీడీసీ సూపర్‌వైజర్లు ఖాసీంబీ , రామాంజనమ్మ, అంగన్‌వాడీలు సత్యవతి , శాంతమ్మ , చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పందికుంటలో గ్రాడ్యుయేషన్ డే

వజ్రకరూరు: మండలంలోని పందికుంట గ్రామంలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్‌డే, అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం–1లో ఐదేళ్లు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలకు సిద్ధం చేసే కార్యక్రమాన్ని గ్రాడ్యుయేషన్ డేగా నిర్వహించారు. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో ప్రవేశం కల్పించే బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, సునీత, ఆయాలు మీనాక్షి, రాజేశ్వరి పాల్గొన్నారు.

రోడ్లపై మురుగునీరు వదిలేతే కేసులు



స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

కుందుర్పి: రోడ్లపైకి మురుగునీరు వదిలితే కేసులు నమోదు చేస్తామని ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎస్‌ఐ వెంకటస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దీపిక తదితరులు హెచ్చరించారు. గురువారం స్థానిక ప్రభుత్వాస్పత్రి ప్రధాన ద్వారం గుండా మురుగునీటిలో నడిచి ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోందని వైద్యులు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి మురుగునీరు పారుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. మురుగునీరు వదులుతున్న ఇంటి యజమానులను పిలిపించి, ఇక నుంచి మురుగునీరు రోడ్లపైకి వదిలితే కేసులు పెట్టడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు పంచాయతీ సిబ్బందికి స్థానికులకు వాగ్వాదం జరిగింది.

పారదర్శకంగా రెవెన్యూ సేవలు







కుందుర్పిలో మాజీ వీఆర్‌ఓలను సన్మానిస్తున్న రెవెన్యూ అధికారులు, బొమ్మనహాళ్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజనమ్మ, బ్రహ్మసముద్రంలో మాట్లాడుతున్న డీటీ కృష్ణ

బెళుగుప్ప: రెవెన్యూశాఖ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారందరికీ పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యమని తహసీల్దార్ హరినాథ్ రావ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీవాసవి కళ్యాణమంటపంలో తహసీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నగేష్‌బాబు, వీఆర్‌ఓలు రాజశేఖర్, గోవిందు, ఎర్రిస్వామి, హనుమంతురావు, వెన్నెల, చంద్రశేఖర్, నగేష్, బొమ్మన్న, సర్వేయర్లు వినోద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూవ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే వివిధ ధ్రువీకరణ పత్రాల గురించి డీటీ తిప్పేస్వామి తదితరులు వివరించారు. అనంతరం మాజీ వీఆర్‌ఓలు శ్రీరామిరెడ్డి,తిప్పేస్వామి తదితరులను సిబ్బంది సన్మానించారు. రీసర్వే డీటీ కుళ్లాయప్ప రెవెన్యూ అధికారులు,సర్వేయర్లు,రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ శాఖ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఐఓఎస్ సుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుకర్ణ, వీఆర్వోలు లక్ష్మన్న, వేణు, అంజి , లాలుస్వామి మల్లికార్జున, విలేజ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బెళుగుప్పలో సన్మానిస్తున్న తహసీల్దార్ హరినాథ్‌రావ్

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో రెవెన్యూ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రామాంజనమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీటీ సుజాత, ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, సర్వేయర్ రవితేజ, ఆర్‌ఐ బాలకృష్ణ, వీఆర్‌ఓలు నరసింహమూర్తి, సుజాత, తిమ్మప్ప, హరిప్రసాద్, యుగంధర్, శృతి, రామన్న పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

రాయదుర్గం రూరల్: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్ చిట్టిబాబు అన్నారు. గురువారం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బందితో కలిసి ఆయన తన చాంబర్‌లో రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. భూసమస్యలు, సర్టిఫికెట్లు, పట్టాదారు పాసుపుస్తకాలు , భూ సర్వే తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీటీ రఘు, వీఆర్‌ఓలు , సర్వేయర్లు, వీఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.



రాయదుర్గం రూరల్: ప్రజలతో మాట్లాడుతున్న తహసీల్దార్ చిట్టిబాబు

శెట్టూరులో రెవెన్యూ దినోత్సవం

శెట్టూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం రెవెన్యూ అధికారులు రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజాసేవలు అందించడంలో రెవెన్యూ శాఖ మొదటి స్థానంలో ఉందని, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, డీటీ మహేశ్వర్‌రెడ్డి, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సాల్మన్ రాజు



లింగదహాళ్‌లో అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

రాయదుర్గం రూరల్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చని ఈఓపీఆర్డీ రంగనాయకులు సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో అయన ఎంపీడీఓ అల్లా బకాష్ అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ , డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లోని వీధుల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోండి

కంబదూరు: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ సాల్మన్‌రాజు అదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తాగునీరు, పారిశుధ్యం మెరుగునకు, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడ పారిశుధ్యం సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ఇళ్ల మధ్యలో ఉన్న పేడ దిబ్బలను తొలగించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పైపులైన్ లీకేజ్ ఉంటే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ బాలాజీ,సూపరింటెండెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

కుందుర్పి: స్థానిక ఆరోగ్య వైద్య కేంద్రంలో గ్రామాల్లో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యలపై ఎంపీహెచ్‌ఓ ధర్మసింగ్ డాక్టర్లు, సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు సోమేష్‌కుమార్, నారాయణ స్వామి, అనూషా హెల్త్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

బొమ్మనహాళ్: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని పీహెచ్‌సీ వైద్యాధికారులు గీతాభార్గవి, కుమారరాజ అన్నారు. గురువారం మండలంలోని లింగదహాళ్‌లో మలేరియా, డెంగీ, చికున్ గున్యా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు లత, నాగరాజు, ఎంఎల్‌హెచ్‌పీ అలివేలు, సూపర్‌వైజర్ ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఎర్రమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు ఇవ్వాలి

అనంతపురం ఎడ్యుకేషన్: అనాథ, పేద ఆడ పిల్లల కోసం ఏర్పాటు చేసిన కేజీబీవీల్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులందరికీ సీట్లు కేటాయించాలని ఏఐఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సమగ్ర శిక్ష కార్యాలయం వద్ద ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కుళ్లాయిస్వామి మాట్లాడారు. దేశంలోనే అత్యంత కరువు జిల్లాల్లో రెండో స్థానంలో ఉన్న అనంతపురం జిల్లాను దృష్టిలో పెట్టుకొని పేద విద్యార్థినులకు కేజీబీవీల్లో చదువుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పేద, మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. అలాంటి వారు తమ ఆడపిల్లలను ఇళ్ల వద్దే ఉంచి చదివించాలంటే ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కేజీబీవీ పాఠశాలల్లో అయితే భద్రత ఉంటుందనే ఉద్దేశంతో చాలామంది తల్లితండ్రులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారి పిల్లలందరికీ అవకాశం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కేజీబీవీలకు సంబంధించి అదనపు సెక్షన్లు పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల ఎస్‌ఓలు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జీసీడీఓ వాణీదేవికి వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమామహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు హరికృష్ణ, సమీర్, హర్ష ఆనంద్, విశ్వ పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలను చేరువ చేద్దాం

అనంతపురం రూరల్: అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తేనే రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి గ్రంధి వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం డ్వామా కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తేనే ప్రజల సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. వివిధ సమస్య పరిష్కారం కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలతో అధికారులు సఖ్యతగా మెలగాలన్నారు. రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావడంతో భూ సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ చేసిన సిబ్బంది, ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతపురం అర్బన్ తహసీల్దార్ శివరామిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు తిరుమల రెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ గ్రంధి వెంకటేష్

వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల, వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయా వసతి గృహాల అధికారులు శ్యామల, శంకర్, నారాయణ స్వామి గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వసతి గృహాల్లో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుకు విద్యార్థి, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, విద్యార్థి టీసీ, 4 పాస్‌ఫోటోలు, తల్లి బ్యాంక్ ఖాతా, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలను జతపరచాలని సూచించారు.

వైభవంగా పల్లకీ ఉత్సవం



వజ్రకరూరులో పల్లకీ ఉత్సవం నిర్వహించిన దృశ్యం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని స్థానిక షిర్డీసాయి ఆలయంలో గురువారం పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తీర్థ ప్రసాద వినియోగం, అర్చనలు, మహ మంగళహారతి, తదితర కార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం నిర్వహించారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఆలయానికి చేరుకొని స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాత పారా విశ్వనాథ్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సాయి, రాఘవేంద్రస్వామికి పూజలు



ప్రత్యేక పూజలందుకున్న షిర్డీ సాయినాథుడు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయం, రాఘవేంద్రస్వామి ఆల యాల్లో గురువారం భక్తులు హాజరై, ప్రత్యేక పూజలు చేశా రు. సాయి ఆలయంలో స్వామికి మంగళహారతి, అర్చనలు చేశారు. ప్రతి గురువారం సా యి నాథుడికి భక్తులు హాజరై, మొక్కులు తీర్చుకుంటారు. పట్టణంలోని కోటలో వెలసిన రాఘవేంద్రస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

మసీదు ప్రాంతంలో డ్రైనేజీ పనులు ప్రారంభం

కుందుర్పి: మండల కేంద్రంలోని మసీదు ప్రాంతం, కోటవీధిలో డ్రైనేజీ పనులను స్థానిక సర్పంచ్ మారుతేశ్వరి తదితరులు గురువారం ప్రారంభించారు. ఇటీవల పైవీధుల్లో సీసీ రోడ్లు వేయడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతుండడంతో పంచాయతీ నిధులతో డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేసి, రోడ్లపైకి వ్యర్థపు నీరు రాకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మంజునాథ్ పాల్గొన్నారు.

ఏపీజీబీ మేనేజర్‌గా గజపతిరెడ్డి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని అనంత గ్రామీణ ప్రగతి బ్యాంక్ (ఏపీజీబీ) నూతన బ్రాంచి మేనేజర్‌గా గజపతిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. తాడిపత్రి నియోజకవర్గం ఏ.కొండాపురం ఏపీజీబీ మేనేజర్‌గా ఉన్న ఈయన రాయదుర్గానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న బొజ్జన్న పెద్దపప్పూరు బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. మేనేజర్ గజపతిరెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంత గ్రామీణ ప్రగతి బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రాప్తాడురూరల్: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ పుల్లయ్య, డాక్టర్ కె.ప్రసాద్ సూచించారు. గురువారం స్థానిక అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ కె.ప్రసాద్ తెలిపారు.

తాగునీటి ఎద్దడిని పరిష్కరించండి



ఎస్‌ఎస్ ట్యాంకుల్లో నీటి నిల్వలను పరిశీలిస్తున్న కేంద్ర బృంద సభ్యులు

ఉరవకొండ: పట్టణంలో తాగునీటి ఇబ్బంది రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, ఎక్కడా అలసత్వం ప్రదర్శించొద్దని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని నింబగల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. ఈసందర్భంగా ఉరవకొండలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సభ్యుల దృష్టికి రైతులు, ప్రజలు తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హసాన్‌బాషా, డీఈ అంజుమన్ సఫ్రీన్, జేఈ ఫామీదాబేగంతో కేంద్ర బృందం సభ్యులు చర్చించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఉరవకొండలో తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు విఫలమయ్యారని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు రితేష్‌చౌహాన్, డాక్టర్ పొన్నుస్వామి, వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్‌దూబే తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి ఆధ్యాత్మిక చింతన అవసరం



ప్రసంగిస్తున్న గుంటూరు దీవెనయ్య

- క్రైస్తవ ప్రసంగీకులు దీవెనయ్య

కళ్యాణదుర్గం: మానవాళికి ఆధ్యాత్మిక చింతన అవసరమని అంతర్జాతీయ క్రైస్తవ ప్రసంగీకులు గుంటూరు దీవెనయ్య అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో మూడు రోజుల పాటు నిర్వహించిన యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలు ముగిశాయి. ఈ సందర్భంగా ప్రసంగీకులు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను ఏకరీతిగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవాలన్నారు. అనంతరం బైబిల్ వ్యాక్యాలను వివరించారు. అంతకు ముందు క్రైస్తవ విశ్వాసులు మధురమైన గేయాలను ఆలపించారు. అనంతరం నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం గౌరవ అధ్యక్షుడు రాజశేఖర్ చౌదరి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిశోర్ చౌదరి, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నెహెమ్యా నాగరాజు, మార్క్, బసవరాజు, సేవకులు ఏఫ్రాప్రా, వీరేష్, కిరణ్, రోజ్లీ, ఆర్థర్, జోసెఫ్, రవి, స్వరూప్, రఘు, జాన్‌పాల్, పాల్‌మల్లి, పాల్‌రాజు, వేలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు.

పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



పుస్తకాల గదిని సీజ్ చేస్తున్న ఎంఈఓ- 2 వెంకటరమేష్

రాయదుర్గంటౌన్: నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు స్కూల్ పేర్లు, బిల్డింగ్ ఫొటోలు వేసి అత్యధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ–2 వెంకటరమేష్ హెచ్చరించారు. ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, ఎన్‌ఎస్‌యూఐ, ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం పట్టణంలోని నారాయణ, సెయింట్‌పాల్ స్కూళ్లలో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న రూములను సీజ్ చేయించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి అంజి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, కొట్రేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ దాసానాయక్



కళ్యాణదుర్గంలో హాస్టల్‌లోని వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ సాల్మన్

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థులకు వసతులు కల్పించాలని ఎంపీడీఓ సాల్మన్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను ఎంపీడీఓ పరిశీలించారు. హాస్టల్‌లో నెల కొన్న సమస్యలతోపాటు విద్యార్థులకు వసతుల కల్పనకు ప్రభుత్వ చర్యలు చేపడుతుందన్నారు. అనంతరం వసతి భవనాన్ని పరిశీలించారు. ఈఒఆర్‌డీ బాలాజీ, హాస్టల్ వార్డెన్ నాగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ

రాయదుర్గం రూరల్: పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఎంఈఓ–2 వెంకటరమేష్ తో కలిసి ఎంపీడీఓ అల్లా బకాష్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మౌలిక వసతులపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన హాస్టల్ పరిసరాలను పరిశీలించి, రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీవాణి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు బాటలు వేయండి

కూడేరు: పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయ లలిత వార్డెన్ గురు ప్రసాద్‌కు సూచించారు. గురువారం ఆమె కూడేరులోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌ల్లో ఎంత మంది పిల్లలున్నారు. కొత్తగా అడ్మిషన్లు ఎన్ని జరిగాయని వార్డెన్‌తో ఆరా తీశారు. పిల్లలుండే గదులు, ఉపయోగించే మరుగుదొడ్లు, బాత్ రూములను పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, వెల్ఫేర్ అసిస్టెంట్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బ్రహ్మసముద్రం: స్థానిక ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఎంపీడీఓ దాసానాయక్ గురువారం తనిఖీ చేశారు. వసతి గృహంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణానాయక్ , వార్డెన్ శ్రీనివాసులు , సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ముగిసిన శిక్షణ



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం అర్బన్: జిల్లాలోని ప్రకృతి వ్యవసాయంపై జాంబియా దేశానికి చెందిన 16 మంది డెలిగేట్లు ఈనెల 8వ తేదీ నుంచి గురువారం వరకు శిక్షణ పొందారని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్‌తో జాంబియా దేశ డెలిగేట్లు సమావేశమై ప్రకృతి వ్యవసాయంపై కలెక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో ప్రకృతి వ్యవసాయంలో ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్, డీఆర్‌పీఎం మోడల్‌లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జూలై నెలలో మన జిల్లా నుంచి ప్రకృతి వ్యవసాయంలో ప్రావీణ్యులైన సుకన్య, రవిచంద్ర, శివశంకర్, సుధాకర్ జాంబియాకు వెళ్లి వ్యవసాయ విధానాలను వారికి నేర్పిస్తారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జాంబియా టీమ్‌కు చెందిన సెబాస్టియన్, మాంజా, ముండియా, సెలిషియన్, సీటీ అండ్ ఎల్‌ఓ డీపీఎం లక్ష్మీనాయక్, తదితరులు పాల్గొన్నారు.